


సూర్య దినపత్రిక
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 3 డిసెంబర్ 2025 పేజీలు 8


# గ్రామ పంచాయతీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించే బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికలను క్షేత్రస్థాయిలో సక్రమంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ప్రధాన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, జడ్.పి. సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో అనేక దశల్లో అధికారులు పనిచేసినా, క్షేత్ర స్థాయిలో ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర ప్రిసైడింగ్ అధికారులదేనని ఆమె వివరించారు. కేటాయించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు అధికారులు తప్పకుండా సమయానికి హాజరై, సంబంధిత గ్రామ పంచాయతీకి సంబంధించిన స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులను అప్రమత్తం సంప్రదించాలన్నారు. వారికి కేటాయించిన ఎలక్షన్ మెటీరియల్‌ను సక్రమంగా తనిఖీ చేసి, బ్యాలెట్ పేపర్లలో తమ ప్రిసైడింగ్ స్టేషన్‌కు సంబంధించిన వివరాలు సరిగా ఉన్నాయా లేదా పరిశీలించాలని సూచించారు. ఏవైనా సీరియల్ నంబర్లు మిస్సైన సందర్భంలో వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల రోజు పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక, ధృవపత్రాల జారీ వంటి కార్యక్రమాలు అన్నీ స్టేజ్%-%2 రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రిసైడింగ్ అధికారులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తమకు కేటాయించిన పోలింగ్ కేంద్ర పరిధిని గుర్తించటం, అభ్యర్థుల వివరాలను ప్రదర్శించడం, పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేయడం పూర్తిగా ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని ఆమె తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా, బాధ్యతతో వ్యవహరించాలని, అలాగే ప్రిసైడింగ్ అధికారి పుస్తకంలో ఉన్న అన్ని అంశాలను జాగ్రత్తగా చదివి, పూర్తిగా అర్థం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకటరెడ్డి, డిపిఓ నిఖిత, జిల్లా అసిస్టెంట్ నోడల్ అధికారులు బాలు యాదవ్ బైకని, దుంకుడు శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు శ్రీకాంత్, సాయిబాబా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**సూర్య, వనపర్తిప్రతినిధి:** ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకొని జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు చికిత్స, సేవలు అందిస్తున్న సిబ్బందికి మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో ప్రశంసా పత్రాలను అందజేశారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, గంధం నాగరాజు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# డిపిఆర్ లేని మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోత పథకంను ఏ విధంగా పూర్తిచేస్తారు

## - నారాయణపేట జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మక్తల్ సూర్యన్యూస్:** డిపిఆర్‌లేని మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ఏ విధంగా పూర్తి చేస్తారని నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాటా ్లడుతూ కమిషన్లు దండుకోవడానికి మక్తల్ నారాయ ణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రారంభించారని. ఇప్పటివరకు డీపీఆర్ కూడా లేదని ముందు 1600 కోట్లు అని ఇప్పుడు రెండువేల ఎనిమిది వందల కోట్లు అని తరువాత 4200 కోట్లని ఇప్పుడేమో 5400 కోట్లకు ప్రాజెక్టును ప్రారంభించామన్నారని ఈ ప్రాజెక్టుపై ఇప్పటివరకు ఎన్ని డబ్బులు డ్రా చేసింద్రు ప్రజలకు చెప్పాలని బిల్లులు మాత్రం తీసుకొని కమిషన్ల డబ్బులు తీసుకున్నారని ఇక్కడ ఉన్న మంత్రి మాట్లాడుతూ ఒక్క లక్ష ఇరవై ఐదు వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని అనడం అస్యాస్పదమని ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. ఇలా ఎన్ని రోజులు అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని కాంగ్రెస్ నాయకులను ఆయన హెచ్చరించారు. ఇప్పటివరకు జిల్లాల్లో ఉన్న ప్రాజెక్టులలో తట్టెడు మన్ను కూడా తీయలేదని ఒకటి మాత్రం వాస్తవం అని మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంపై కమిషన్ల రూపంలో 700 నుంచి 800 కోట్ల రూపాయలు డ్రా చేసుకున్నారని కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్, జూరాల ఈ ప్రాజెక్టుల ఆయకట్టును ఏమన్నా పెంచింద్రా ప్రజలకు చెప్పాలని ముఖ్యమంత్రి ఎడ్యుకేషను ఇరిగేషన్ అని మాట్లాడుతున్నాడు అని గత 10 సంవత్సరాలలో గురుకులాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారో ఈ రెండు సంవత్సరాలలో ఎన్ని ఇంతమంది విద్యార్థులు ఉన్నారో ముఖ్యమంత్రి చెప్పాలని

మిగతా 2లో

# కలుషిత ఆహారం తిని ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత

## - చికిత్స అనంతరం డిశ్చార్జ్
## - ఎస్టి హాస్టల్ ఘటనపై విచారణ జరిపిస్తాం : కలెక్టర్



**గద్వాల సూర్య న్యూస్ :** మంగళవారం ఉదయం గద్వాల ఎస్టీ బాలుర వసతి గృహ విద్యార్థులు టిఫిన్ చేసి వారి పాఠశాలలకు వెళ్లాక సమీపంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ప్రార్థన సమయంలో ఎండ కారణంగా కొంత అస్వస్థతకు గురైనట్లు చెప్పారు. వారికి ఉపాధ్యాయులు వెంటనే విశ్రాంతి కల్పించారన్నారు. కాసేపటికి మరో 12 మంది విద్యార్థులు కూడా ఇబ్బంది పడడంతో ఉపాధ్యాయులు సంబంధిత అధికారులకు తెలియజేశారని కలెక్టర్ పేర్కొన్నారు. వెంటనే ఉపాధ్యాయులు 14 మంది విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ చికిత్స నిమిత్తం తరలించినట్లు చెప్పారు. వీరందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారని, ప్రథమ చికిత్స అనంతరం ఆరోగ్యం నిలకడగా ఉండడంతో వెంటనే విద్యార్థులందరినీ డిశ్చార్జి చేసినట్లు చెప్పారు. సంబంధిత అధికార యంత్రాంగం ఆసుపత్రికి వెళ్లి వివరాలు సేకరించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఎవరు కూడా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జరిగిన ఘటనపై విచారణ జరిపిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహ విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయా మండలాల్లోని తహసిల్దార్ లు, ఇతర మండల ప్రత్యేక అధికారులు నెలలో కనీసం మూడుసార్లు వారి పరిధిలోని సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తాను కూడా తరచూ సంక్షేమ వసతి గృహాలతో పాటు, కస్తూర్బా విద్యాలయాలను సందర్శిస్తూ అక్కడ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందజేయడం, ఇతర సౌకర్యాల విషయంలో పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. ఆయా తరగతుల విద్యార్థులతో పాఠ్య పుస్తకాలు చదివించి ప్రతిభను పరీక్షిస్తున్నానని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకున్న సంజీవ్ మదిరాజ్



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంగళవారం టీపీసీసీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ చేతులమీదుగా సంజీవ్ ముదిరాజ్ నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పాల్గొన్నారు.

## పిజి సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల



**మహబూబ్‌నగర్ పియుసూర్యన్యూస్:** మంగళవారము పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ పరిపాలన భవనములో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు పి జీ రెండవ సెమిస్టర్( రెగ్యులర్ ,బ్యాక్లాగ్) మరియు నాలుగవ సెమిస్టర్( రెగ్యులర్ ,బ్యాక్లాగ్ ) మూడవ సెమిస్టర్ ( బ్యాక్లాగ్ )పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ, ఆకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. చంద్రకిరణ్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎం అనురాధ రెడ్డి, యూనివర్సిటీ పీజీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ,చీఫ్ వార్డెన్ డాక్టర్ మన్నేమోని కృష్ణయ్య పాల్గొన్నారు.

## ఎంపి అరుణమ్మకు కృతజ్ఞతలు : బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్: పార్లమెంట్‌లో టెట్ సవరణ బిల్లు పెట్టాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను పాలమూరు ఎంపి డికె అరుణ కోరడం పట్ల నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. 1 నుండి 8వ తరగతి వరకు గల ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) వారి నియామకంతో సంబంధం లేకుండా సుప్రీంకోర్టు తప్పనిసరిగా పేర్కొంది. ఈ యొక్క నిబంధన వల్ల దేశంలో, రాష్ట్ర వ్యాప్తంగా అనేక మందిలో గందరగోళ పరిస్తితి నెలకొందన్నారు. 2009 విద్యా హక్కు చట్టాన్ని సవరించేందుకు సవరణ బిల్లును తీసుకురావాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మన ఎంపి డికె అరుణమ్మ కోరడం హర్శదాయకం అన్నారు. అందుకుగాను బిజెపి నారాయణపేట జిల్లా శాఖ పక్షాన ఎంపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థిగా పోటీకి సిద్ధం రామకృష్ణ



**మల్దకల్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మల్దకల్ నందు మంగళవారం మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు పెద్దొడ్డి గ్రామానికి చెందిన సింగల్ విండో డైరెక్టర్ రామకృష్ణ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ: పెద్దొడ్డి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ ప్రకటించడంతో గ్రామానికి సేవలు అందించడానికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామ ప్రజలు ఆలోచించాలని సూచించారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, మరుగుదొడ్లు, త్రాగునీరు, విశాలమైన క్రీడ ప్రాంగణాల కోసం కృషి చేస్తానని వాగ్దానం చేశారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి నెరవేరుస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రామ కృష్ణ విజ్ఞప్తి చేశారు.

# నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**- ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం**

**- ఎస్పి డాక్టర్ వినీత్**



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయ ణపేట జిల్లా వ్యాప్తం గా ఈ నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్" అమ ల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రక టనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ. 30 పోలీస్ ఆక్ట్ డిసెంబర్ 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమ తులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూ హం చేయడం పూర్తిగా నిషే ధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవస రమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసుల ను నమోదు చేయబడతా యని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్ల యితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధ నలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటికార్యక్ర మాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసు కునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి సూచించారు.

# ఉపాధ్యాయుల సహాయంతో పిఈటి రాజుకు రూ. లక్ష ఆర్థిక సహాయం

**- ఎంఈఓపి మురళీ కృష్ణ**



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** చిన్నచింతకుంట మండల పరిధిలోని ఫర్దిపూర్ గ్రామంలోని మండల ప్రాథమికొన్నత పాఠశాలలో కాంటాక్ట్ బేసిక్ కింద పీఈటిగా విధులను నిర్వహిస్తున్న పి రాజు కు ఆకస్మాత్తుగా ఐబీపీ వలన పక్షవాతం రావడం తో జిల్లా కేంద్రంలోని ఎమ్ ఐ సి యు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు రాజు కు నెలసరి జీతం రూ.. 11000 వేల తో పనిచేయుచున్నాడు రాజు యొక్క పరిస్థితులను గమనించిన మండల విద్యాధికారి పి మురళీకృష్ణ మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో విషయము చర్చించడం జరిగింది ఎంఈఓ పిలుపు మేరకు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీయులు ప్రతి ఒక్కరూ వెంటనే స్పందించి తమ తమ వంతుగా ఆర్థిక సహాయం చేయడం వలన రూ 100000 లక్ష రూపాయలు జమ చేసి లక్ష రూపాయల ఆర్థిక సహాయంను మంగళవారం జిల్లా కేంద్రంలోని హాస్పిటల్‌లో దాతలు పంపించిన రూ 100000 ఒక లక్ష రూపాయలు పిరాజుకు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమక్షంలో అందించడం జరిగింది.మానవత్వం తో మానవసేవ చేయడం లో ముందున్న చిన్న చింతకుంట మండలం లోని ఉపాధ్యాయుల ను మండల విద్యాధికారి పి మురళీకృష్ణ అభినందించడం జరిగింది. ఎంఈఓ తో పాటు ఉపాధ్యాయులు ఉదయ్ భాస్కర్ కుమారస్వామి నేపాల్ గంగయ్య సాయి చరణ్ శివ కుమార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## డిపిఆర్ లేని మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోత పథకంను ఏ విధంగా పూర్తిచేస్తారు

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణలో వందమంది విద్యార్థులు చనిపోతే అడిగే నాధుడే లేదని పురుగుల అన్నంతో విద్యార్థుల అవస్థ పడుతున్నారని గురుకుల పాఠశాలలు మూతపడి టీచర్ ఉద్యోగాలు లేక గురుకులాల బిల్లులు కట్టక తాళాలు వేసి మూతపడ్డాయి అన్నారు.నారాయణపేటకు అగ్రికల్చర్ కాలేజీ తీసుకొని వస్తే ఆ కాలేజీ ని వనపర్తిలో పెట్టిన మాట వాస్తవం కదా అని ఆయన హెచ్చరించారు. ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని వరి కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అవస్థ పడుతున్నారని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు నారాయణపేట జిల్లాలో ఎన్ని రోడ్లు వేశారని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తెచ్చింది కేసీఆర్ అని పాలమూరుకు నీళ్లు వస్తే కాంగ్రెస్ వాళ్ల కళ్ళకు నీళు వస్తున్నాయని ఒక మంత్రి మాట్లాడుతూ ఆయన ఆర్అండ్‌బి మినిస్టర్ అని అనల సివిల్ సప్లై మినిస్టర్ అని అనాలన మాకు అర్థం కావడం లేదని ఇప్పటివరకు రాష్ట్రంలో పెన్షన్లు ఎందుకు పెంచలేదని గత ప్రభుత్వంలో ఇచ్చిన 2000 పెన్షన్లనే కొనసాగిస్తున్నారని రేషన్ కార్డులు ఇచ్చింది గత ప్రభుత్వమని ఆరు గ్యారంటీలు, 425 హామీలు అమలు చేయకుండా విజయోత్సవ సంబరాలు ఏ విధంగా జరుపుకుంటారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిట్టెం సుచరిత రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న అనుమంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ అన్వర్, నాయకులు నరసింహారెడ్డి, జుట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏం.వి.రామన్ పాఠశాలలో మెగా రక్తదాన శిబిరం

**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ఏంవి రామన్ పాఠశాల యందు ఈనెల 4వ తేదీ గురువారం పాఠశాల చైర్మన్ ఎం శ్రీధర్ గౌడ్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహించ బడునని, ఒక రక్తం బొట్టు , ఒక ప్రాణానికి శ్వాస, మీరు చేసే రక్తదానం మానవత్వానికి నిదర్శనం, రక్తదానం మరో ఇంటికి వెలుగునిస్తుంది అని తెలిపారు. అదేవిధంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రక్తదానం చేయదలచిన వారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. సెల్ నెంబర్ 9440296247, 6303035501 సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఆటో డ్రైవర్‌లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి - ఎస్సై విజయ్ కుమార్



**మద్దూరు సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అని, ఆటో డ్రైవర్‌లు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చాలని మద్దూరు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మద్దూరు టౌన్ లో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, డ్రైవర్లలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించుకోవడం లక్ష్యంగా వాహనదారులకు, ఆటో డ్రైవర్‌లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో నిర్లక్ష్యం, ఓవర్‌స్పీడ్, తప్పు దారులు, అనధికారికంగా ప్రయాణికులను ఎక్కువగా ఎక్కించడం వంటి కారణాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రజల ప్రాణలు సురక్షితంగా ఉండేందుకు హెల్మెట్/సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించడం, ట్రాఫిక్ సంకేతాలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడకూడదని, మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్‌లు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు ఆటో డ్రైవర్లు పోలీసులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ నామినేషన్ మెటీరియల్ పంపిణీ



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల భాగంగా, మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ నామినేషన్‌కు సంబంధించిన మెటీరియల్‌ను రిటర్నింగ్ ఆఫీసర్లకు (%=వాం%) అధికారికంగా అప్పగించారు. నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని దస్త్రావేజులు, ఫారాలు, మార్గదర్శక పుస్తకాలు, చెక్‌లిస్టులను మండల స్థాయి ఎన్నికల శాఖ అధికారులు అందజేశారు.అధికారులు మాట్లాడుతూ 3వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్లు రేపు డిసెంబరు 3 ప్రారంభం కానున్నాయని, అభ్యర్థులు నిర్ణయించిన తేదీలు, సమయాల్లో కార్యాలయాలను సంప్రదించి నామినేషన్ దాఖలు చేయాలని సూచించారు. నామినేషన్ దశలో ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతీ దశను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పాటించనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ వరుణ్ తేజ్, మండల స్థాయి అధికారులు, %=ా%లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం




**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** నేడు బుధవారం ఆత్మ కూరు పట్టణంలోనే ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉచితకంటి వైద్య శిబిరం నిర్వహి స్తున్నట్లు ,తిప్ప డంపల్లి ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరిశీలిం చబడనని ,50 సంవత్సరాలు పైబడిన వారికి దృష్టి మందగించిన వారికి, పరిశీ లించి ఆపరేషన్ అవసరమైన వారికి మహబూబ్నగర్లోని కందూరు రామిరెడ్డి కంటి వైద్యశాల లలో ఐదవ తేదీన ఆపరేషన్లు చేయబడినని వారు తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఉచిత రవాణా, భోజన సౌకర్యం కల్పించబడును ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ఆత్మకూరు, అమరచింత, నర్వ మదనాపురం, మండలాల ప్రజల వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. క్యాంపుకు వచ్చేవారు ఆధార్ కార్డు ,రేషన్ కార్డు, ఓటర్‌కార్డు, కుటుంబ సభ్యుల సెల్ నెంబర్ తీసుకొని రావాలని సూచించారు.

## ఓటమి భయంతోనే కక్ష సాధింపు చర్యలు

### - జిల్లా ఎస్సీ సెల్ నాయకులు



**గోపాలపేట సూర్య :** స్థానిక ఎన్నికల్లో పార్టీలకతీతంగా బిఆర్ఎస్ మద్దతు తో జనరల్ స్థానంలో ఎస్సీ వర్గానికి చెందిన కర్రోళ్ల స్వప్న భాస్కర్ పోటీ చేస్తే అధికార పార్టీ నాయకులు ఓటమి భయంతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పానుగంటి సురేష్ సర్పంచ్ అభ్యర్థి కర్రోళ్ల స్వప్న అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గోపాలపేట సర్పంచి ఎన్నికల్లో జనరల్ స్థానంలో బిఆర్ఎస్ మద్దతు దళిత వర్గానికి చెందిన స్వప్న పోటీ చేస్తే అధికార పార్టీ నాయకులు స్వాగతించేది పోయి కక్ష సాధింపు చర్యలతో తన భర్త భాస్కర్ ను సస్పెన్స్ చేయించి ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు గత ఐదు సంవత్సరాలుగా గ్రామంలో ఉంటూ పలు సామాజిక సేవా చేస్తూ గ్రామ అభివృద్ధికి పనులు చేసి ఓట్లు అడుగుతున్నానని ఇది ఓర్వలేని అధికార పార్టీ వాళ్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కావున ప్రజలు ఇది గుర్తించి సంపూర్ణంగా మద్దతు ఇచ్చి గెలిపిస్తారని స్వప్నకోరినట్లు విలేకరులు తెలిపారు తన భర్తను సస్పెన్స్ చేస్తూ హైదరాబాద్ హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని నిబంధనలు పెట్టడం విచిత్రంగా ఉన్నదని ఆమె తెలిపారు అనంతరం బస్టాండ్ దగ్గర బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు నాయకులు రాజేష్ గౌడ్ ఎండి మతిన్ శివ నాగరాజు సత్యనారాయణ తదితరులున్నారు.

## తనకు అనుకూలంగా ఉండే మిల్లర్లకు మాత్రమే ధాన్యం కేటాయింపు

### - జిల్లా సివిల్ సప్లయ్ అధికారిపై లోకా యుక్తలో రాచాల ఫిర్యాదు



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** తనకు అనుకూలంగా ఉండే మిల్లర్లకు మాత్రమే ధాన్యం కేటాయిస్తూ... నిబంధనలను పాటిస్తున్న మిల్లులకు మాత్రం బియ్యం కేటాయించకుండా జిల్లా సివిల్ సప్లయ్ అధికారి. విశ్వనాథ్ వివక్ష చూపుతున్నారని బీసీ పొలిటికల్ జెఎసిస్టేట్ చైర్మెన్డాక్టర్ రాచాలయుగంధర్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం ఆయన వనపర్తి జిల్లా సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథ్ పై బషీర్ బాగ్‌లోని రాష్ట్ర లోకా యుక్తలో ఫిర్యాదు చేశారు. అనంతరం రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారిపై ఆధారాలతో సహా లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. యంత్రాలు, విద్యుత్ కనెక్షన్ లేని రైస్ మిల్లులకు సైతం బియ్యాన్ని కేటాయించడంతో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథ్ పై ఏప్రిల్ నెలలో జిల్లా కలెక్టర్ , విజిలెన్స్ డిజి, సివిల్ సప్లయ్ కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ ఆయనపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేద న్నారు.తనకు అనుకూలంగా ఉండే మిల్లర్లకు మాత్రమే ధాన్యం కేటాయిస్తూ.. నిబంధనలను పాటిస్తున్న మిల్లులకు బియ్యం కేటాయించ కుండా వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. అధికారి అవినీతికి సహకరిస్తున్న ఉన్నతాధికా రులపై కూడా చర్యలు తీసుకోవాలని లోకాయుక్తను కోరినట్లు తెలిపారు. కొంత మంది అధికారుల చర్యల కారణంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అలాంటి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని రాచాల కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు గాలిగల్ల సాయిబాబా, చింటు తదితరులు ఉన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

### - ఎంపీడీవో చంద్రశేఖర్
### - నేటి నుండి క్లస్టర్ కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణ షురూ



**లింగాల, సూర్యన్యూస్:** మూడవ విడత లో వివిధ గ్రామపంచాయతీలకు జరిగే ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టి ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండలంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ( స్టేజ్-1 ఆఫీసర్లు), గ్రామ కార్యదర్శులకు మండలంలో నేటి నుంచి షూరు కాబోతున్న నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 14 గ్రామపంచాయతీలు, 206 వార్డులకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణకు 8 క్లస్టర్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. క్లస్టర్ కేంద్రాల పరిధిలోని ఆయా గ్రామ పంచాయితీలకు ఖరారు చేసిన రిజర్వేషన్ల ప్రకారం సంబంధిత వర్గాల అభ్యర్థుల నుంచి నామినేషన్లను తీసుకోవాలని అన్నారు. నామినేషన్లు తీసుకునే క్రమంలో ఎటువంటి అపోహలకు తావు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను లోబడి పని చేయాలన్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా పోటీ చేయు అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేస్తూ వారికి అవసరమైన సలహాలు, సూచనలను ఇవ్వాలని గ్రామ కార్యదర్శులకు సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పత్రాలను పోటీ చేయు అభ్యర్థులకు ఇవ్వాలని అందులోని మార్గదర్శకాలను పాటించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. నేటి నుంచి ఐదవ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు. అనంతరం నామినేషన్ల సంబంధించిన ఎన్నికల సామాగ్రిని ఆయా క్లస్టర్ కేంద్రాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, తాసిల్దార్ వెంకటేష్, ఎస్సై వెంకటేష్ గౌడ్, ఎంపీఓ రాముడు, టిటిడి శ్రీనివాస్ రెడ్డి, క్లస్టర్ల రిటర్నింగ్ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీకి రంగులు వేసిన సేవా బృందం





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివే కానంద సేవా బృందం ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రం-1కి రంగులు వేసికొత్త కళను తీసుకొచ్చారు. చాలా రోజుల నుంచి గోడలు పాతబడి ఉండటంతో సేవా బృందం సభ్యులు కలిసి సొంతంగా రంగులు కొనుగో లు చేసి తామేగోడలకు రంగులు వేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని శుభ్రపర్చారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ యువత సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని మన చుట్టూ ఉన్న విద్యాలయాలు కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయబోతున్నామని కోరారు. సేవా బృందం సభ్యులు చేసిన పనికి కాలనీ వాసులు, బాలింతలు, విద్యార్థులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సేవా బృందం ఉపాధ్యక్షుడు మనీష్ గౌడ్, జనరల్ సెక్రటరీ లక్ష్మి నర్సింహా సభ్యులు రోహిత్ శర్మ, అంగన్వాడీ కేంద్రం టీచర్ ఫాతిమా బేగం,తదితరులు ఉన్నారు.

## ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని గ్రామాలలో 2024-25ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన 15వ, సామాజిక తనిఖీ ప్రజావేదిక ముగిసినట్లు ఏపీవో జ్యోతి తెలిపారు.మండల వ్యాప్తంగా 54 గ్రామపంచాయతీలో సామాజిక తనిఖీ బృందం పర్యటించి 2024-25 సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను పరిశీలించారు. సోమ,మంగళవారాలు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో గ్రామాల వారిగా తనిఖీలు పూర్తి చేయడం జరిగింది.ఉపాధి హామీ పనుల్లో అక్కడక్కడ చిన్నచిన్న తప్పులు దొర్లినట్లు తనిఖీ అధికారులు గుర్తించారు.వారు నుంచి మొత్తం రూ.1,50,306లను రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీడీ మూసాయిదా బేగం,డివిఓ ప్రేమలత,ఎస్ఆర్పి రాజు,అంబుడ్స్ పర్సన్ సంతోష్ కుమార్,ఈసీ నరసింహా చారి,పంచాయతీ కార్యదర్శిలు,టెక్నికల్ అసిస్టెంట్స్,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
3 డిసెంబర్2025

## రాజు నాయక్ తండాను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం : సర్పంచ్ అభ్యర్థి రామ్ నాయక్



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండలంలో ఉన్న రాజునాయక్ తండ గ్రామపంచాయతీలో ఉన్న ప్రజలందరూ ఐక్యంగా ఉండి సహకరిస్తే తండాను అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి రామ నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలో ఉన్న రాజు నాయక్ తండా సర్పంచ్ అభ్యర్థిగా రాము నాయక్ నామినేషన్ దాఖలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రాము నాయక్ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న ప్రజలందరూ నాపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆదుకోవడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సుజాత ఆనంద్



**కోయిల్ కొండా సూర్య న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండ సర్పంచ్ అభ్యర్థిగా సుజాత ఆనంద్ మంగళవారం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి సుజాత ఆనంద్ మాట్లాడుతూ, ప్రజలు నాపై నమ్మకం ఉంచి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా ఆదుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, విక్రమ్ తేజ్ గౌడ్ ,శేఖర్ ,రామస్వామి , గౌస్ ,నర్సింలు, వై రాజు గౌడ్, వై చంద్రమోహన్ గౌడ్, మనోజ్ ,వెంకట్ రాములు, దస్తు, టైలర్ బాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్ల ఫోరం ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**జడ్చర్ల సూర్య న్యూస్:** ఉమ్మడి పాలమూరు జిల్లా పిఎసిఎస్ చైర్మన్ల ఫోరం ప్రధాన కార్యదర్శి, జడ్చర్ల పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ బారాస నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితునై నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినట్లు ఆయన తెలిపారు.

## మల్దకల్ సందర్శించిన హంపి పీఠాధిపతి





**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కర్ణాటకలోని హంపి పీఠాధిపతులు విరూపాక్షి విద్యారణ్య భారతిస్వామి మంగళవారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవగా ప్రతి ఒక్కరూ భావించాలని ఆ భగవంతుడు ఏ రూపంలో ఉన్న భక్తులను అనుగ్రహిస్తారని తెలిపారు. ఇందుకు తగిన రెండు దృష్టాంతాలను స్వామివారు భక్తులకు వివరించారు. అనంతరం స్వామీజీని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులను స్వామీజీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు బాబురావు మధుసూదన్ రెడ్డి ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగరాజు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒకరు కృషి చేయాలి

### - సాంఘిక సంక్షేమ బాలుల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు



**లింగాల, సూర్యన్యూస్:** సమాజానికి పట్టిపీడుస్తున్న బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన లింగాల లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో కోనెరు సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులచే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహం ఒక సామాజిక దురాచారమని ఇది చట్ట విరుద్ధమన్నారు. బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధి ని బాల్య వివాహాలు దెబ్బతీస్తాయని గుర్తు చేశారు. బాలికలు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం కన్న కలలను సాకారం చేసుకోకుండా నిరోధిస్తుందని అన్నారు. అందువల్ల ప్రతిజ్ఞ చేస్తున్నాను.బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైనంత వరకు ప్రతి ప్రయత్నం చేయండి. నా కుటుంబంలో, పరిసరాల్లో లేదా సమాజంలో బాల్యవివాహాలు జరగకుండా చూసుకోండి.బాల్య వివాహ ప్రయత్నాన్ని పంచాయతీ, ప్రభుత్వ అధికారులకు నివేదించండి. అందరు పిల్లల విద్య, భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తాను మరియు బాల్య వివాహ రహిత భారతదేశ సృష్టికి నేను మద్దతు ఇస్తున్నాను అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కోనెరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసులు, కల్పన ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన పూడూరు గ్రామ మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు

### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు



**గద్వాల సూర్య న్యూస్:** మంగళవారం గద్వాల మండలం పూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు మరియు ముఖ్య నాయకులు బిఆర్ఎస్‌పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు వారికి మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీఅభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూడూరు అంజి, చింతరేవుల లక్ష్మిరెడ్డి, ముని, మౌర్య, అశోక్, తిమ్మప్ప, మనోహర్, ఆంజనేయులు, రవి, వీరేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి కార్మికులకు జీతాల పెంపుకై నిరసన కార్యక్రమం



**ఆత్మకూరు / మేజర్‌న్యూస్:** మూడు సంవత్సరాల గడువు ముగిసిన పాత ఏజెన్సీ టెండర్లను రద్దుచేసి ప్రభుత్వం తక్షణమే నూతన టెండర్ల ద్వారా ఆసుపత్రి కార్మికులకు 26వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళవారం ఆత్మకూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదట తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆసుపత్రి పారిశుధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు విధులు బహిష్కరించి ఒక గంట ఆందోళన కార్యక్రమం చేపట్టారు అనంతరం ఆసుపత్రి, వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి బ్రాంచ్ నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లా ఏరియా సామాజిక ఆరోగ్య కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులలో పారిశుధ్యం భద్రత రోగి సంరక్షణ కోసం ప్రభుత్వం పెండర్ల ద్వారా వివిధ ఏజెన్సీ లను ఎంపిక చేసే విధానం అమలవుతున్నదని ప్రస్తుత ఏజెన్సీల మూడు సంవత్సరాల కాలవ్యవధి ముగిసి దాదాపు 7 నెలలు కావస్తున్నదని అన్నారు. నూతన టెండర్ల కాలయాపనతో కార్మికులకు తీరని ఆర్థిక నష్టంతోపాటు పనిభారం పడుతుందని అన్నారు. ఆత్మకూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం పడకల సామర్థ్యం తగ్గడం చేత మరి దారుణంగా అతి తక్కువ జీతాలు చెల్లిస్తున్నారని అన్నారు. ఏజెన్సీల నిర్వాహకులు కార్మికులకు సకాలంల వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. గత టెండర్ నోటిఫికేషన్లో కార్మికుల కష్టార్జితం ఏజెన్సీలకు దోచిపెట్టే విధంగా ఉన్నదని దాని ఫలితంగానే 15,600 ప్రభుత్వం చెల్లిస్తున్నదని అయితే టెండర్ గైడ్లైన్స్ లో చిన్న చిన్న లోపాలను సాకుగా తీసుకొని ఏజెన్సీ కాంట్రాక్టర్ల యాజమాని కట్టాల్సిన పిఎఫ్ 13 శాతం వాటా కూడా కార్మికుల జీతంనుంటే కట్ చేస్తున్నారని అన్నారు. కావున నూతన టెండర్ పోలీసులు కార్మికులకు న్యాయం జరిగే విధంగా రూపొందించి తక్షణమే కొత్త టెండర్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని ఈనెల 5న రాష్ట్రవ్యాప్తంగా చలో హైదరాబాద్ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్రాంచ్ యూనియన్ నాయకులు కార్మికులు పార్వతమ్మ, చెన్నమ్మ, నాగమ్మ, బాలకృష్ణమ్మ,శైలజ,బాలరాజ్, శ్రీకాంత్, మైనద్దీన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లానుంచి 8 పాఠశాలలు రాష్ట్ర స్థాయికి నామినేట్

### - స్వచ్ఛ్ ఏవం హరిత రేటింగ్



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్ :** స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ కార్యక్రమంలో మన మహబూబ్నగర్ జిల్లాలో మొత్తం 1136 విద్యాసంస్థలు స్వీయ మూల్యాంకనంలో పాల్గొన్నాయి. ఇందులో 343 పాఠశాలలు 4 స్టార్ మరియు 5 స్టార్ రేటింగ్ సాధించి బాహ్య మూల్యాంకనం చేయడానికి అర్హత సాధించాయి. ఈబాహ్య మూల్యాంకనంలో నలభై మంది సముదాయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ 343 పాఠశాలలను సందర్శించి బాహ్య మూల్యాంకనం చేయడం జరిగింది. ఇందులో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 పాఠశాలలను కలెక్టర్ అధ్యక్షతన గల జిల్లా విద్యాశాఖ అధికారి తో కూడిన జిల్లా హై లెవెల్ కమిట వివిధ కేటగిరి లలో జిల్లా స్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి నామినేట్ చేయడం జరిగిందని డీఈఓ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా ఈ పాఠశాలలు మంచి మార్కులు సాధిస్తే జాతీయ స్థాయికి ఎంపిక అవుతాయి. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన 200 పాఠశాలలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రశంస పత్రం ఒక లక్ష రూపాయల క్యాష్ ప్రైస్ అందజేస్తారు. మన జిల్లా నుంచి ఈ8 పాఠశాలలు జాతీయస్థాయికి ఎంపిక అయ్యేటట్లు కృషి చేస్తున్నారు. ఈ8పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా త్వరలో ప్రశంసా పత్రాలు ఇచ్చి సత్కారం చేయనున్నట్లు ఎస్‌వీఎచ్ఆర్ కార్యక్రమ జిల్లా సమన్వయకర్త, సీఎంఓ సుధాకర్ రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికై రాష్ట్రస్థాయికి నామినేట్ చేయబడిన 8 పాఠశాలలు విభాగం -1 రూరల్ పాఠశాలలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కొండారెడ్డిపల్లి, గండీడ్ మండల్.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కంచన్ పల్లి, మహమ్మదాబాద్ మండల్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కల్లేపల్లి, రాజాపూర్ మండలం విభాగం-2 రూరల్ పాఠశాలలు 1ఎస్ వి కే ఎం పాఠశాల, సెజ్-పోలేపల్లి జడ్చర్ల మండలం.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్ )వెన్నచెడ్, గండీడ్ మండల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటికొండ, భూత్పూర్ మండల్, విభాగం -1 అర్బన్ పాఠశాల-మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బాదేపల్లి (తెలుగువాడ) విభాగం -2 అర్బన్ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏదిర, మహబూబ్నగర్ అర్బన్ మండలం ఎన్నికయ్యాయి.

## ఘనంగా ఆంజనేయస్వామి ఇరుముడి కార్యక్రమం

### - అన్నదాన వితరణ చేసిన తప్పేట శేఖర్



**రేవల్లి సూర్యన్యూస్:** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో ఆంజనేయస్వామి మాలాధారణ వేసిన భక్తుల ఇరుముడి కార్యక్రమం మంగళవారం ఎంతో ఘనంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు భక్తులు, పాల్గొన్నరు. ఈ కార్యక్రమానికి అన్న ప్రసాద వితరణ తల్పునూర్ గ్రామానికి చెందిన తప్పేట శేఖర్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, ఆంజనేయస్వామి భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## మక్తల్ - నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల : పనులు వెంటనే పూర్తి చేయాలి



**ఊట్కూర్ సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా రైతులకు సాగునీరు, తాగునీరు అందించే మక్తల్ - నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి పూర్తి చేయాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్. నర్సింహా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో ఈ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చిందని నర్సింహా గుర్తు చేశారు. ?కొన్ని ఆటంకాల కారణంగా పనులు ఆలస్యం అయినప్పటికీ, ఇప్పుడు అన్ని సమస్యలు తొలగిపోయాయని ఆయన పేర్కొన్నారు. కావున, వెంటనే ఈ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి, రైతులకు సాగునీరు అందించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ కీలక పథకాన్ని తక్షణమే పూర్తి చేయించాలని నర్సింహా విజ్ఞప్తి చేశారు.

## మేడపల్లి సర్పంచ్ ఏకగ్రీవం



**ఆత్మకూరు సూర్య న్యూస్:** మండలంలోని మేడపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేన్న రాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా చిన్న రాయుడు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఏకగ్రీవానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏకగ్రీవం పై మండల నాయకులు పరమేష్, నల్గొండ శ్రీనివాసులు, రహమతుల్లా ,తులసిరాజు ,అభినందనలు తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థి నేత్రావతితరుపున ప్రచారం చేస్తున్న రామచంద్రారెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి నేత్రావతి తరపున గ్రామ కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. నామినేషన్ల చివరి రోజు రామచంద్రారెడ్డి తమ మద్దతు దారులుతరఫున ఐదు మంది వార్డు సభ్యులను నామినేషన్ వేశారు.అంబేద్కర్ విగ్రహం నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టి గ్రామాభివృద్ధి కోసం పనిచేసే వారిని గెలిపించాలని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేసే నాయకురాలు నేత్రావతిఅని ఆయన అన్నారు.కొత్త కాలనీలోని ప్రచారం చేపట్టి ప్రజలను కలుస్తూ తమకు అవకాశం కల్పించాలని కోరుతూ ఓటర్లను సర్పంచ్ అభ్యర్థి కోరారు.డ్రైనేజీలు,మురికి కాలువలు,సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి ఐదు సంవత్సరాలకు అభివృద్ధి చేసి ప్రజలకు సేవ చేయడం జరుగుతుందన్నారు.

# సైబర్ నేరాల నివారణలో ప్రజల అప్రమత్తతే ప్రధాన ఆయుధం

- భద్రతాయుత డిజిటల్ వాతావరణం కల్పించడమే లక్ష్యం
- సురక్ష డిజిటల్ జీవితానికి అవగాహన ముఖ్యం
- “ఫ్రాడ్ కాఫుల్ స్టాప్”తో ఆ హక్కు బలోపేతంకు నాంది!



**గద్వాల సూర్యన్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపు సైబర్ మోసాల నిరోధకం కోసం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్”ను మంగళవారం రాష్ట్ర డి.జి.పి.బి. శివదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగముగా జిల్లా స్థాయిలో ప్రజలకు భద్రతాయుత డిజిటల్ వాతావరణం కల్పించడంపై పర్యవేక్షిస్తూ, దృష్టి సారించినట్లు జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. డిజిటల్ లావాదేవీలు పెరిగిన యుగంలో సైబర్మోసాలు, ఓ.టి.పి దొంగతనాలు, సోషల్ మీడియా హ్యాకింగ్, బ్యాంకుఫిషింగ్, ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు వంటి సమస్యలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రత అత్యంత ముఖ్యమైందని ఎస్పీ పేర్కొన్నారు. సురక్షిత డిజిటల్ జీవితానికి అవగాహనే ప్రధాన ఆయుధం. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి, అంధ విశ్వాసంతో ఏ లింక్స్, ఓ.టి.పి.లు, వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదు అని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు పాఠశాలలు, కళాశాలలు, రూరల్ ప్రాంతాల్లో డిజిటల్ సేఫ్టీ ప్రచారం, సైబర్ అవగాహన శిబిరాలు కొనసాగనున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా సోషల్ మీడియా ద్వారా భద్రతా సందేశాలు, సైబర్ ఫ్రాడ్‌ను గుర్తించే సరళమైన పద్ధతులపై సైబర్ క్లబ్స్ ఏర్పాటు, వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలు ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల అప్రమత్తతే ప్రధాన ఆయుధం. ‘ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్’ ద్వారా ప్రతి ఇంటికి సైబర్ సురక్షితమైన సందేశం చేరాలి అని ఎస్పీ ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే. శంకర్, గద్వాల్ డీఎస్పీ వై. మొగిలయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఎస్ఐ సుకుర్, ఏ.హెచ్.టి.యు ఎస్ఐ కేశవరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోకారం, ఎర్రవల్లి రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించాలి

- గోకారం ఎర్రవల్లి భూ నిర్వహితులు



**చారకొండ, సూర్య న్యూస్:** డిండి నార్లాపూర్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చారకొండ మండలంలోని గోకారం వద్ద రిజర్వాయర్ ను నిర్మిస్తుండడంతో ఎర్రవల్లి, ఎర్రపల్లితండా గ్రామాలు ముంపుకు గురవుతున్నపుడు సర్పంచి ఎన్నికలు నిర్వహించడం ఎందుకని భూ నిర్వసితులు, ఆయా గ్రామాల ప్రజలు అన్నారు. మంగళవారం మండలంలోని ఎర్రవల్లిలో భూ నిర్వసితులు, గ్రామస్థులు రిలే నిరహర దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా భూనిర్వహితులు మాట్లాడుతూ గోకారం రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి ఎర్రవల్లి, ఎర్రపల్లితండాను ముంపుకు గురికాకుండా చూడాలని లేకుంటే సర్పంచు ఎన్నికలను ముకుమ్మడిగా బహిష్కరిస్తామని వారు తెలిపారు. ప్రజాప్రతిని ధులకు, అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన స్పందించడం లేదని భూ నిర్వహితులు ఆవేదన వ్యక్తం చేశారు. భూ నిర్వసితులకు ప్రకటించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రాథమిక నోటిఫికేషనన్ను రద్దు చేసిన తరువాతనే సర్పంచుల ఎన్నికలకు వెళ్తామని భూ నిర్వసితులు తేల్చి చెప్పారు. గోకారం రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి ఎర్రవల్లి, ఎర్రపల్లితండా ముంపుకు గురికాకుండా కాపాడే వరకు రీలే నిరహార దీక్షలు కొనసాగిస్తామని అన్నారు. రిలే దీక్షలో పాల్గొన్న వారు అల్వాల్ బాలయ్య, లాలు, అలవాల చంద్రయ్య, సుగిరి వీరయ్య, రెడ్యా నాయక్, అంజయ్య, రాములయ్య భూనిర్వసితులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జెపిఎన్ సీఈలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

- టిసిఎస్ ఐకాన్ ఎంఓయు ద్వారా 120 మందికి
- విద్యార్థులు ఫండ మెంటల్స్ అంశాలపై దృష్టి సారించాలి
- తెలంగాణ అకాడమిక్ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా
- టిసిఎస్ కంపెనీతో జాబ్ ఎంఓయు కుదుర్చుకున్న ఏకైక ప్రైవేట్ కళాశాల జేపిఎన్సిఈ
- జెపిఎన్సి కళాశాల చైర్మన్ కె ఎస్ రవికుమార్

**మహబూబ్నగర్ సూర్య ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో మొత్తం మీద, టిసిఎస్ కంపెనీతో జాబ్ అచివార్ ఎంఓయు కుదుర్చుకున్న ఏకైక కళాశాల జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల అని తమ కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థికి రెండు నుండి మూడు ఉద్యోగాలు పొందే విధంగా ఆఫర్ లెటర్స్ తో వెళ్లా యని జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె ఎస్ రవికుమార్ అన్నారు. సోమవారం జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో టిసిఎస్ ఐకాన్ కంపెనీ మరియు జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలల మధ్య జాబ్ అచీవర్ అనే కార్యక్రమం సంబంధించి ఎంఓయు కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అకాడమిక్ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీకాంత్ సిన్హా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీకాంత్ సిన్హా జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేపీఎన్సీ ఆర్చి టెక్ జయప్రకాష్ నారాయణ కళాశాల చైర్మన్ కె ఎస్ రవికుమార్ అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా ఫండమెంటల్స్ అంశాలపై కృషి సారించాలని అలాగే సాఫ్ట్ స్కిల్ కూడా ముఖ్యమని ఆయన తెలిపారు. ఉద్యోగాలు సాధించడానికి విద్యార్థులు పైతాన్, కోబ్రా లాంటి కోర్సులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. సమస్యల సాధనలో చురుకుదనం కలిగి ఉండాలని జీవితంలో భయం అనేది అది పెద్ద దుర్భరమని అది మన యొక్క నైపుణ్యాలను మరియు మన యొక్క ప్రతిభను దెబ్బతీస్తాయని ఆయన తెలిపారు.



## నామినేషన్ల స్వీకరణలో పొరపాట్లకు తావుండొద్దు

### ఎన్నికల పరిశీలకులు సీతా లక్ష్మి



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకురాలు సీతాలక్ష్మి సూచించారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబం ధించి దామరగిద్ద మండలంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎన్నికల పరిశీలకురాలు మంగళవారం దామరగిద్ద మండలం విఠలా పూర్ గ్రామపంచాయతీలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాల ని, మొదటి అంకమైన నామి నేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదు పాయాలను ఆమె పరిశీ లించారు. రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ ఆది వారం ప్రారంభమైందని, మూడు రోజుల పాటు నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవా లని అధికారులను ఆదేశించా రు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదిం చాలని సూచించారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. వీరి వెంట స్థానిక అధికారులు వెంకటేష్ డిప్యూటీ ఎస్ఓ మరియు నటరాజ్ తదితరులు ఉన్నారు.

## గుంటిపల్లి ఉపసర్పంచ్ ఏకగ్రీవం



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎద్దుల ఎల్లయ్య ను గ్రామ ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఏకగ్రీవానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి అభ్యర్థి ఏకగ్రీవం పై మండల బిజెపి నాయకులు అశ్విని కుమార్, సూరి, ఆనంద్ తదితరులు అభినందనలు తెలిపారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు




**గద్వాల్ సూర్య న్యూస్ :** ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గద్వాల్ మండలం మరియు గంజిపేటలో ఎచ్ఐవి/ ఎయిడ్స్/ఎస్ టీఐ/టీబి వంటి వ్యాధులపై నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓఎంఐఎఫ్ మండల కోఆర్డినేటర్ వి.అనురాధ మాట్లాడుతూ హెచ్ఐవి నాలుగు రకాలుగా సోకుతుందని తెలియజేశారు. కలుషితమైన సూది/ సిరంజీలను వాడరాదని, హెచ్ఐవి సోకిన వ్యక్తి నుండి రక్తం తీసుకోరాదని, హెచ్ఐవి సోకిన వ్యక్తులతో లైంగిక సంబంధం పెట్టుకోరాదని తప్పనిసరి అయితే కండోమ్ వాడాలని, ఒకవేళ తల్లికి హెచ్ఐవి సోకినట్లయితే కచ్చితంగా ఆసుపత్రిలో కాన్పు చేయించుకోవాలని తద్వారా పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా నివారించవచ్చు అని తెలియజేశారు. క్షయ వ్యాధి ఎస్ టీ ఐ పైన కూడా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ 18 నుంచి 60 సంవత్సరముల గల వ్యక్తులు ఎవరైనా హెచ్ఐవి పరీక్షలు చేయించుకొని హెచ్ఐవి ఉన్నదో లేదో తెలుసుకోవాలని హెచ్ఐవి సోకిన ఎవరు కూడా భయపడరాదని ఏ ఆర్ టీ మందుల ద్వారా జీవితకాలన్ని పెంచుతాయని తెలియజేశారు. అలాగే హెచ్ఐవి ఉన్న వ్యక్తుల వల్ల వివక్షత చూపరాదని ఒకవేళ వివక్షత చూపితే పిఎల్ఎచ్ఐవి 2018 ప్రకారం జైలు శిక్ష కూడా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యు డి సి సెంటర్ విద్యార్థులు ,టీచర్, ఓఎంఐఎఫ్ హెల్త్ వర్కర్లు ,జోగిని, లు మరియు ఇతరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ముగిసిన పిఎం శ్రీ జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్





**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** పీఎం శ్రీ జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ లో కబడ్డీ ,ఖో ఖో,వాలీబాల్, ఫుట్బాల్, అథ్లెటిక్స్ బాలబాలికలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర నాగర్కర్నూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో దాదాపుగా 1500 వందల క్రీడాకారులు గత రెండు రోజులు మంచి ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయవంతంగా స్పోర్ట్స్ మీట్ని నిర్వహించడం జరిగింది. ఈ స్పోర్ట్స్ మీట్లో బాలురు ఖో ఖో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూడుకుర్తి ప్రథమ స్థానం ద్వితీయ స్థానం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్రాబాద్ బాలికల ఖో ఖో పీఎం శ్రీ ఎంజేపి కల్వకుర్తి ప్రథమ స్థానం కేజీబీవీ కోడేరు. కబడ్డీ బాలికలు పి ఎం శ్రీ ఎం జె పి కల్వకుర్తి ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం కేజీబీవీ కోడేరు బాలుల కబడ్డీలో పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీపురం ప్రథమ స్థానం ద్వితీయ స్థానం పీఎం శ్రీ గురుకుల పాఠశాల లింగాల నాశనం వాలీబాల్ బాలురు ప్రథమ స్థానం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్రాబాద్ ద్వితీయ స్థానం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబడపల్లి బాలికల వాలీబాల్ ప్రథమ స్థానం పీఎం శ్రీ ఎంజేపి కల్వకుర్తి ద్వితీయ స్థానం గురుకులం అయినోల్. ఈ క్రీడాకారులను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సార్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా రానిచ్చి నాగర్ కర్నూల్ జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా మంచి ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాకు పేరు తీసుకురావాలని కొనియాడారు. జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ నాగేశ్వరరావు గారు జిల్లా మాజీ సెక్రటరీ పాండు, వెంకటయ్య టోర్నమెంట్ సెక్రెటరీ సామరమేష్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఫుడ్ పాయిజన్ తో ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత

**- ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు చదువుకునే వసతి గృహాల పైన కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు.**

**- నాణ్యమైన భోజనం అందించలేని పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి సర్కార్ : బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య**



**గద్వాల సూర్య న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని బీంనగర్ లోని ఎస్.టి హాస్టల్ విద్యార్థులు ఉప్మాలో పురుగులు రావడం వల్ల ఉదయం 15 మందికి అస్వస్థత గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొన్న బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య హుటాహుటిన హాస్టల్ కి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు చదువుకునే హాస్టల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ల పరంపర కొనసాగడం దురదృష్టకరం. బడుగు బలహీనవర్గాలు చదువుకునే విద్యార్థుల్లో బడుగు బలహీనవర్గాలు చదువుకునే విద్యార్థుల హాస్టల్లో, గురుకులాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూడడం దుర్మార్గమని అన్నారు. సంక్షేమ హాస్టల్స్ పై అధికారుల నిర్లక్ష్యంను వీడనాడి విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ లో విద్యార్థుల పాలిట హాస్టల్స్ శాపం గా మారడం చాలా దురదృష్టకరం. జిల్లాలో మొన్న ధర్మవరం బీసీ హాస్టల్, అదే రోజే ఎర్రవల్లి ఎస్ సి హాస్టల్ విద్యార్థులు అశ్వస్థ కు గురైన విషయం మరువకముందే ఈ రోజు జిల్లా కేంద్రం లోని ఎస్.టి హాస్టల్ విద్యార్థులు అశ్వస్థ కు గురికావడం దురదృష్ట కరం, తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ ఘటనకు కారకులైన వార్డెన్ ను శాశ్వతంగా సస్పెండ్ చేయాలని అదేవిధంగా జిల్లా యంత్రాంగం పైన కూడా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్ శంకర్ నాయక్ మహేష్, రమేష్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నువ్వా నేనా అనే. సవాల్తో ఎన్నికల బరిలో సర్పంచుల. వార్డు మెంబర్ల నామినేషన్

**- బుజ్జగింపులకు సిద్ధ మైన అభ్యర్థులు**

**అవకాశాల కోసం అభ్యర్థుల పోటాపోటీ**

**దేవరకద్ర సూర్య న్యూస్:** దేవరకద్ర మండలపరిదిలోని 18 గ్రామ పంచాయతీల గాను సర్పంచులు వార్డ్ మెంబర్ల . నామినేషన్లు మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ వేసే సమయం ఉన్నప్పటికీ చివరి రోజు కావడంతో నువ్వా నేనా అనే సవాల్ తో నేడు నామినేషన్ లో చివరి రోజు కావడంతో ఉత్కంఠంగా అభ్యర్థులు నామినేషన్ అధికారులకు అందజేశారు. అధికారులు ఓపికతో అభ్యర్థుల నామినేషన్ పాత్రలను స్వీక రించారు గతంలో ఎన్నడు లేని విధంగా సర్పంచ్ పదవులను దక్కించుకు నేందుకు అభ్యర్థులు పోటీపడుతున్నారు. మరో రెండు రోజుల బుజ్జగింపుల పర్వం ప్రారంభం కానుంది మండలంలో అన్ని గ్రామాలలో సర్పంచుల పదవిని దక్కించుకునేందుకు నువ్వా నేనా అనేసవాల్‌తో ఎన్నికల బారిలో నిలువనున్నారు పోటీ ఎక్కువ ఉండడంతో ఆయా. గ్రామాలలో. నాకు అవ కాశం ఇవ్వాలన్న ఒకరికి ఒకరు బుజ్జగింపు చేసుకొని ప్రయత్నం. ఇప్పటి నుంచి ప్రారంభం అవుతుంది. ఈ నామినేషన్ ప్రక్రియ ఉత్కంఠగా కొనసా గింది. సర్పంచ్ ఎన్నికలకు పార్టీ గుర్తు లేకున్నా కూడా ఆయా పార్టీ అభ్యర్థు లు విడిపోయి గ్రామాలలో నువ్వా...నేనా అన్నట్టు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దేవరకద్ర మండల పరిధిలోని పరిధిలోని జీనుగరాల, నాగారం, లక్ష్మి పల్లి,గోపన్ పల్లి, గూరకొండ, కోయిల్ సాగర్, పెద్ద రాజమూర్, వెంకటాయపల్లి. తదితర గ్రామాల నుంచి సర్పంచులు నామినేషన్ దాఖలు చేశారు. గ్రామాలలో చాలామంది ఆశావాహులు ఎన్నికల్లో నిలిచేందుకు యువత ఉత్సాహంతో ఎన్నికల బరిలో నిలిచారు. గ్రామాలలో యువత గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని గ్రామ సర్పంచి బరిలో నిలిచిన యువత తెలిపారు.





## అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన: జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరితమ్మ



**గద్వాల సూర్య న్యూస్:** గద్వాల్ జిల్లా కేంద్రంలోని భీంనగర్ కాలనీలో ఉన్న ఎస్టీ హాస్టల్ వసతి ఉంటూ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు ప్రార్థన సమయంలో 15 మంది అస్వస్థతకుగురై గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జెడ్పి మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకుని మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని హాస్టల్ వార్డన్ కు సూచించారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య విషయం గురించి ఆడిగి తెలుసుకున్నారు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో విద్యార్థులను డిచ్ఛార్జ్ చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. వీరి వెంట మహ్మద్ ఇసాక్ భాస్కర్ యాదవ్ పులిపాటి వెంకటేష్ మాల శ్రీనివాసులు టిఎన్ఆర్ జగదీష్ చేపల చిన్న,వెంకటస్వామి ఆచారి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలంలో వివిధ గ్రామాలలో మంగళవారం నామినేషన్ చివరి రోజు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వార్డ్ మెంబర్లు నామినేషన్ వేయడం జరిగింది. మొట్లం పల్లి సర్పంచ్ గా పూర్ణిమ బాయి , రేచింతల గ్రామంలో ప్రశాంతి మిగతా గ్రామాలలో సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా నామినేషన్ వేశారు. గుంటిపల్లి గ్రామంలో లక్ష్మన్న కాంగ్రెస్ అభ్యర్థి ఏకగ్రీవమైనట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అధికారికంగా ప్రకటించవలసి ఉంది.

## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిని కలిసిన పడకంటి శివ ప్రకాష్.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వాటర్స్ లో మంగళవారం తెలంగాణ ఐటీ కౌన్సిల్ జోనల్ సెక్రటరీ పడకంటి శివ ప్రకాష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రపంచ తెలుగు ఐటీ కౌన్సిల్ దుబాయ్ లో నిర్వహిస్తున్న సందర్భంగా ప్రపంచ తెలుగు టెక్నాలజీ సమ్మిట్ కు రావాలని మంత్రిని ఆహ్వానించారు. మంత్రి సానుకూలంగా స్పందించారని శివ ప్రకాష్ పేర్కొన్నారు.

## ఫ్రెండ్స్ యువజన సంఘం బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రసూల్



**మదనాపురం సూర్య :** మంగళవారం రోజు చివరి రోజున నామినేషన్‌లు ఊపందుకున్నాయి మదనాపురం మండలం కొన్నూరు గ్రామం లో సర్పంచ్ నామినేషన్ కు చివరి రోజు న యువజన సంఘం బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గా గూడూషా సతీమణి రసూల్ బి పెద్ద ఎత్తున 300 మంది కార్యకర్తలతో యువకులతో ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ నాయకులు ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు మహిళలు గ్రామ పెద్దలుపెద్ద ఎత్తు న పాల్గొన్నారు.

## జాగ్రత్తలతోనే ప్రాణాలను కాపాడుకోవచ్చు : డాక్టర్ జె, వివేకానంద



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** జాగ్రత్తలతోనే ప్రాణాలను కాపాడుకోవచ్చని డాక్టర్ జె, వివేకానంద తెలిపారు. లెట్స్ సేవ్ లీవ్స్ టుగెదర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని విబేస్ హైస్కూల్లో ప్రాణాలను రక్షించే బేసిక్ లైఫ్ సపోర్ట్ పై డాక్టర్ జె, వివేకానంద విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, సిపిఆర్ పద్ధతి, చోకింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు క్షుణ్ణంగా డెమో చేసి వివరించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ ప్రాణ రక్షణపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని డాక్టర్ వివేకానంద పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## ఈ నెల 12 నుండి రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు



**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** మంగళవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్లోనిర్వహించిన అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీల ఎంపికలకు ఉమ్మడిజిల్లానుండి 200 మంది క్రీడాకారులు హాజరయ్యారని జిల్లా ఎస్ జి ఎఫ్ ఇంచార్జ్ వేణు గోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 12 నుండి 14 వరకు జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్ లో రాష్ట్రస్థాయి అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహిస్తామని పిడి వేణు తెలిపారు .క్రీడాకారుల ఎంపికలో ఎస్ జి ఎఫ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ వేణుగోపాల్, జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రజినీకాంత్,సెలక్షన్ కమిటీ మెంబర్స్ శంకర్,ప్రదీప్,బాలు,అర్చన జియాఉద్దీన్,ఆసిఫ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను నామినేషన్



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు సర్పంచ్ వార్డు మెంబర్లు గా మంగళవారం నామినేషన్ వేయడం జరిగింది. దేవరపల్లి గ్రామంలో సర్పంచ్ కె పద్మ, తూంపల్లి సర్పంచ్ గా వీర రాఘవపురం గ్రామానికి చెందిన కె ప్రత్యూష, వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ శివాజీ, పాండు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని మహిళ మృతి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణం విద్యానగర్, భగత్ సింగ్ కాలనీ లోని మహిళ ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.... మాధవి (32) అనే మహిళ కుటుంబ కలహాలతో సోమవారం అర్ధరాత్రి తన ఇంట్లో చీరతో ఉరేసుకొని మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతికి గల కారణాలను తెలుసుకున్నారు, మృతురాలి భర్త గౌతమ్ తెలకపల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మంగళవారం మాధవి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు అదనపు కలెక్టర్ గాంగ్వార్



**నారాయణపట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సింగారం క్రాస్ వద్ద స్కిల్ డెవలప్మెంట్ భవనంలో ఈ నెల 3న జిల్లా కలెక్టర్ పట్నాయక్ ఆదేశాలతో అంతర్జాతీయ డివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు.ఉదయం 9.30 గంటలకు జరిగే ఉత్సవాలకు జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులు అధిక సంఖ్య లో పాల్గొన్న విజయవంతం చేయాలని కోరారు.

## తీర్మలయాపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జర్నలిస్ట్ రవికుమార్



**మదనాపురం సూర్య:** వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయాపల్లి గ్రామ తెలంగాణ రాజ్యాధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జి.రవికుమార్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా గ్రామ యువత మరియు పార్టీ ఆధ్వర్యంలో నామినేషన్‌పత్రాలు అధికారులకు సమర్పించారు. ముఖ్యఅతిథిగా వనపర్తి నియోజకవర్గ కంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హరికృష్ణ,సంతోష్, బోయిన కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## గుంటిపల్లి సర్పంచ్ ఏకగ్రీవం



**ఆత్మకూర్ /మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం గుంటిపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్ వేసిన నడిమేటి లక్ష్మన్న ను గుంటుపల్లి గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మన్న మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని గ్రామస్తులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అభినందనలు తెలిపారు. ఏకగ్రీవ ఎన్నికపై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్ నల్గొండ శ్రీనివాసులు రహమతుల్లా నూతన సర్పంచుకు అభినందనలు తెలిపారు.

## బిజెపి పార్టీల అభ్యర్థుల నామినేషన్



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మంగళవారం భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ గ్రామ వార్డులకు అభ్యర్థులు నామినేషన్ వేశారు. దేవరపల్లి బిజెపి సర్పంచ్ గా వెంకటమ్మ నామినేషన్ కేంద్రం మొట్లంపల్లి గ్రామంలో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు భారతీయ జనతా పార్టీ మాజీ మున్సిపల్ లో లీడర్ అశ్విని కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు, బిజెపి పట్టణ అధ్యక్షుడు సూరి, బిజెపి జిల్లా నాయకులు ఆనంద్ ,దేవరపల్లి గ్రామ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. అనంతరం నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులు గుంపులు గుంపులుగా రావద్దు కేవలం అభ్యర్థి వెంట ఇద్దరు మాత్రమే రావాలని నామినేషన్ దాఖలు చేస్తున్న ఆర్వోలు ఏఆర్వోలకు సూచించారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని కేంద్రాల్లో భద్రత పాటించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిఓ అధికారి పృథ్వీరాజ్. పంచాయతీ కార్యదర్శి శ్యామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పద్మమ్మ, కిష్టన్న



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెద్దపల్లి అజయ్ సతీమణి సుధా అజయ్ తల్లి పద్మమ్మ, కిష్టన్న నామినేషన్ దాఖలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: పెద్దపల్లి గ్రామ అభివృద్ధి, పేదల ప్రజల కలలు నెరవేర్చడమే తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మహిళకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ, రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని పేర్కొన్నారు. వీరి వెంట గ్రామ వార్డు మెంబర్, యువ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కోసం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మాజీ సర్పంచ్ శారద జయ రాములు



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పావనం పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ శారద జయ రాములు మంగళవారం నామినేషన్ దాఖలు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో నే గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వా నిధులతోనే అభివృద్ధి చేస్తానన్నారు.గ్రామ అభివృద్ధిని కోసం అహర్నిశలు కష్టపడతానని తెలిపారు. ప్రజలు మోసపోకుండా నిజమైన అభివృద్ధి కావాలంటే మాకు సర్పంచ్ గా రెండవసారి అవకాశం ఇవ్వాలి. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.వీరి వెంట గ్రామ యువ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ మండలంలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

### నామినేషన్ల స్వీకరణకు ఆరు క్లస్టర్లు ఏర్పాటు

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని గ్రామ పంచాయతీలకు సంబంధించి సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, అభ్యర్థుల సౌలభ్యం కోసం మొత్తం ఆరు (6) క్లస్టర్లను ఏర్పాటు చేశారు. ఈ క్లస్టర్లలో నిర్ణీత తేదీల్లో నామినేషన్ పత్రాలను స్వీకరించనున్నారు. నామినేషన్ల స్వీకరణ సమయం ప్రతీరోజు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఉంటుంది. నామినేషన్ పత్రాలు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన ఆరు క్లస్టర్లు క్రింది విధంగా ఉన్నాయి: ఊట్కూర్, తిప్రస్ పల్లి, పగిడిమర్రి, చిన్నపోర్ల, పెద్దజట్రం, పులిమామిడి. నామినేషన్ల దాఖలుకు వచ్చే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటించాలని, నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేందుకు సహకరించాలని ఎన్నికల అధికారులు కోరారు.

# కలెక్టర్ మేడం ఉడికి ఉడకని భోజనం, పురుగుల నీరు ఇస్తున్నారు

- ఈ భోజనం తిని ఈ నీళ్లు తాగి కడుపునొప్పితో బాధపడుతున్నం
- పదో తరగతి విద్యార్థులు అందరం మధ్యాహ్న భోజనం తినక పస్తులు ఉంటున్నాం.కాపాడండి
- కలెక్టర్ కి చెప్పినా డీఈఓ కి చెప్పిన ఇక్కడ ఉన్న భోజనం ఇదే నీళ్లు అందిస్తాం అని ఎంఈఓ రాజు నాయక్. అంటున్నారు,
- ఈ భోజనం తింటే వాంతులు విరేచనాలయేలా ఉన్నాయి
- మంచి భోజనం పెట్టండి అంటూ రోడ్డెక్కి ధర్నా చేసిన విద్యార్థులు.







**మహమ్మదాబాద్ సూర్య న్యూస్ :** కలెక్టర్ మేడం మా పాఠశాలలో ఉడికి ఉడకని భోజనం పురుగుల పడిన నీరు తాగిస్తున్నారు,ఈ భోజనం తిని ఈ నీళ్లు తాగి కడుపు నొప్పితో బాధపడుతున్నాం మమ్మల్ని కాపాడండి మేడం అంటూ రోడ్డెక్కి ధర్నా చేసిన విద్యార్థులు, మంగళవారం నాడు మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో, మధ్యాహ్న భోజనం తినలేక ఎన్ హెచ్ 167 రోడ్డెక్కి ధర్నా చేసిన పాఠశాల విద్యార్థులు, ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ,మా పాఠశాలలో వారం రోజుల నుంచి మాడిపోయి ఉన్న ఉడికి ఉడకని అన్నం మధ్యాహ్న భోజనంగా ఇస్తున్నారు అలాగే త్రాగే నీటిలో పురుగులు ఉన్నాయి ఇది ఎలా తింటాం ఈ నీరు ఎలా తాగుతాం అని ఎంఈఓ ని అడిగితే కలెక్టర్ కి చెప్పిన డీఈఓ కి చెప్పిన ఇక్కడ ఉన్న భోజనం ఇదే నీళ్లు అందిస్తాం తింటే తినండి త్రాగితే తాగండి లేకుంటే లేదు అంటూ విద్యార్థులకు తెలుపుతున్నారు ఇది ఎక్కడి న్యాయం కలెక్టర్ మేడం అంటూ బోరున విలపించిన విద్యార్థులు,మేము పదో తరగతి విద్యార్థులం మధ్యాహ్న భోజనం తినకుంటే మా కడుపులో మంట లేస్తుంది ఆకలి బాగా వేస్తుంది వారం రోజుల నుంచి పస్తులుంటున్నాం మాకు నాణ్యమైన భోజనం అందించండి మేడం అంటూ విద్యార్థులు పాఠశాలలో అరిచి అరిచి గోల చేశారు, ఎంఈఓ ఉపాధ్యాయులు, అక్కడే ఉండి మాకు ఏమి సంబంధం లేదు అనే విధంగా వ్యవహరిస్తున్నారు, బడిలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి అంటే పేద విద్యార్థులకు మాడిపోయిన ఉడకనిఅన్నం పురుగులు ఉన్న నీరు అందిస్తే రేపు చనిపోతే ఎవరు బాధ్యులు అంటూ ఎంఈఓ ని నిలదీసిన గ్రామస్తులు, నాకేం సంబంధం లేదంటూ వెళ్ళిపోయిన ఎంఈఓ రాజు నాయక్, బడికి వచ్చే పేద విద్యార్థులపై చిన్నచూపు చూస్తున్న ఈ ఎంఈఓపై చర్యలు తీసుకోవాలంటున్న మహమ్మదాబాద్ గ్రామస్తులు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ. ఎంఈఓ రాజు నాయక్ వేరే గ్రామంలో నీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడినీ స్కూల్ బిల్స్ ఆఫీస్ వర్క్స్ చేయిస్తూ తను ఏ పాఠశాలకి మరియు ఎక్కడికి వెళ్లినా తన వెంబడి తీసుకెళు _న్నాడు బడిలో పాఠాలు చెప్పకుండా ఎంఈఓ చెప్పినట్టు వింటూ ఆ ఉపాధ్యాయుడు అటెండర్ ల ఫైల్స్ మోస్తున్నాడు,అలాగే రికార్డ్ అసిస్టెంట్ ని తన కారు డ్రైవర్ గా పెట్టుకొని తను ఎక్కడికి వెళ్లినా పాఠశాల నుంచి కారు డ్రైవర్ గా తీసుకెళ్తున్నాడు. ఉపాధ్యాయులతో మీరు ఇలా చేస్తున్నారు ఏమిటి అని అడిగితే కలెక్టర్కు డి ఈఓ కి చెప్పినా ఏమీ కాదు గండేడ్ మండలం ఎంఈఓ కూడా తను ఎక్కడికి వెళ్లిన ఉపాధ్యాయులను తీసుకెళ్తాడు నేను అంతే నా ఇష్టం వచ్చిన చోటుకి ఉపాధ్యాయులని తీసుకెళ్తాను మీరెవరు అడగడానికి అంటూ గ్రామస్తులపై మండిపడ్డాడు, ఎంఈఓ రాజు నాయక్ ఈ పాఠశాలలో ఎప్పుడు సరిగ్గా ఉండడు ఎప్పుడు లేకుంటాడో తెలియదు, కనక మాకు ఈ ఎంఈఓ వద్దు మరో ఎంఈఓ ని పంపండి అంటున్న గ్రామస్తులు.ఈ పాఠశాలలో ఇంత జరుగుతున్న జిల్లా డీఈవో ఎంఈఓ కి సహకరిస్తున్నాడని కొంతమంది గ్రామస్తులు మరియు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు.

# మూడో దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** గ్రామపంచాయతీ ఎన్నికల మూడో దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. నేటి (డిసెంబర్ 3) నుండి మూడో దశ నామినేషన్ ప్రక్రియకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులకు వెబెక్స్ ద్వారా మంగళవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ హాల్ నుండి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడో దశలో నామినేషన్లు డిసెంబర్ 3, 4, 5, తేదీల్లో జడ్చర్ల, మూసాపేట్, అడ్డాకల్, భూత్పూర్, బాలానగర్ మండలాల్లో ఏర్పాటు చేసిన 38 జి.పి.క్లస్టర్ లలో సర్పంచ్,వార్డ్ సభ్యుల స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. మూడో దశలో 133 గ్రామపంచాయతీలు మరియు 1,152 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి నామినేషన్ వివరాలను టీ-పోల్ సాఫ్ట్‌వేర్‌లో వెంటనే అప్‌లోడ్ చేయడం పై దృష్టి పెట్టాలని ఆమె స్పష్టం చేశారు. ఆర్.ఓ లు, %వీుణూ%లు, తహసీల్దార్లకు నామినేషన్ లు వచ్చిన వెంటనే %ు-ాశీశ్రీశ్రీ%లో నమోదు చేయాలని స్పష్టంగా ఆదేశించారు. ఏ విధమైన ఆలస్యం జరగకుండా చూడాలని, అవసరమైతే పెద్ద క్లస్టర్లలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి డేటా వెంటనే అప్‌లోడ్ అయ్యేలా చూసుకోవాలని చెప్పారు. మాస్టర్ ట్రైనర్లు శ్రీకాంత్, బాలు యాదవ్ ఆర్.ఓ ల కు కార్యాలయ పరిధి గుర్తించడం, నోటీసులు పెట్టడం, నామినేషన్ స్వీకరణలో అనుసరించాల్సిన నియమాలపై మార్గదర్శకాలు ఇచ్చారు. నామినేషన్ పత్రాల ప్రాథమిక ధృవీకరణను ఖచ్చితంగా చేయాలని, నామినేషన్ రద్దు, గుర్తుల కేటాయింపు వంటి కీలక నిర్ణయాల్లో ఎన్నికల రూల్ బుక్ అనుసరించాలని కలెక్టర్ ఆర్.ఓ లకు సూచించారు. అదేవిధంగా తహసీల్దార్లకు అభ్యర్థులకు బ్యాంక్ అకౌంట్లు తెరవడం, కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయడం వంటి సేవలు తక్షణం అందించేలా చూడాలని, నామినేషన్ల చివరి రోజున ఎక్కువ రద్దీ ఉంటుందని అంచనా వేసి పోలీసు బందోబస్తు కోసం స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. మూడో దశ నామినేషన్ల ప్రక్రియ డిసెంబర్ 3,4,5 జరుగుతుంది. నామినేషన్ పత్రాల స్క్రూటినీ డిసెంబర్ 4న, తిరస్కరణపై అపీల్స్ డిసెంబర్ 5న స్వీకరిస్తారు. అంగీకరించబడిన తుది నామినేషన్ జాబితా డిసెంబర్ 7న ప్రదర్శించబడుతుంది, చివరి నామినేషన్ ఉపసంహరణ డిసెంబర్ 9, 2025న ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, జడ్పీ. సి ఇ. ఓ వెంకట్ రెడ్డి, ఆర్ డి.ఓ. నవీన్ మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమం

**- ప్రతిరోజు 250 నుంచి 300 అయ్యప్ప స్వాములకు అన్నదానం**





**పాలమూరు సూర్య న్యూస్:** ఆర్యవైశ్య అయ్యప్ప అన్నదాన కమిటీ, పాలమూరు పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నవంబర్ 15న ప్రారంభమైన అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. జనవరి 4 వరకు కొనసాగనున్న అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం పై అయ్యప్ప స్వాములు, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాలమూరు ఆర్యవైశ్య సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలపై ప్రశంసలు అందుతున్నాయి. కమిటీ చైర్మన్ కలకొండ రాఘవేందర్ గుప్తా, కో చైర్మన్ గుండా వెంకటేశ్వర్లు 51 రోజులపాటు కొనసాగే అయ్యప్ప స్వాములకు అన్నదానంలో నిత్యం దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు. 25 మంది మహిళలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారు.అన్న ప్రసాదం లో స్వీట్, హాట్, పులిహోర, చిత్రన్నం, తెల్లన్నం, మజ్జిగ, చట్నీ,పప్పు, కరి, సాంబార్, మజ్జిగ,అప్పడం, నెయ్యిల తో ప్రతి రోజు అయ్యప్పకు నైవేద్యం పెట్టిన అనంతరం అన్నదానం చేస్తున్నారు. కన్యకా పరమేశ్వరి దేవాలయం, వాసవి ఏసి ఫంక్షన్ హాల్ లో కొనసాగుతున్న కార్యక్రమంలో కోశాధికారి విట్టాల రామేశ్వర్, కమిటీ ప్రతినిధులు ఎదిర ప్రమోద్ కుమార్, రవికుమార్,స్వాములు గుండ్ల ప్రవీణ్ కుమార్, సేవకులు మనసాని శ్రీనివాసలు, మేడం అశోక్ ఉన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత..



**వెల్దండ. సూర్య న్యూస్ :** అనుమతి లేకుండా అక్రమంగా దుందుభి వాగు నుండి తరలిస్తున్న ఇసుక టిప్పర్ ను మంగళవారం మండల పరిధిలోని కోట్ర గేట్ సమీపంలో. కల్వకుర్తి. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోకుమార్. వాహనాలు తనిఖీ చేస్తుండగా. ఇసుకతో టిప్పర్ ను పరిశీలించి ఓవర్ లోడ్ ఉండడంతో చలానా వేశారు. అనంతరం. ఇసుక తరలించేందుకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో వెల్దండ పోలీసులకు ఇసుక టిప్పర్ ను అప్పగించారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి
## సర్పంచ్ అభ్యర్థిగా డి. పద్మమ్మ మాజీ ఎంపిటిసి వెంకటన్న



**మల్దకల్ సూర్య న్యూస్:** ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని సర్పంచ్ అభ్యర్థిగా పద్మమ్మ ఎలుక వెంకటన్న అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ: గ్రామ అభివృద్ధిలో తనను భాగస్వామ్యం చేయాలని గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు మోసపోకుండా నిజమైన అభివృద్ధి కావాలంటే మాకు అవకాశం ఇవ్వాలన్నారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో మమ్ములను మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, నరేందర్, పరుష, తిమ్మరాజు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## హన్వాడ మండలంలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఎస్పీ



**పాలమూరు సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సమస్యాత్మక సమస్యాత్మక గ్రామంగా గుర్తించబడిన హన్వాడ గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన స్థానిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఎస్పీ.డి. జానకి మంగళవారం పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని సంబంధిత అధికారులకు సూచించారు.సందర్శనలో మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, హన్వాడ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు విస్తృత ఫ్లాగ్ మార్చ్



**పాలమూరు సూర్య న్యూస్:** ఎన్నికల భద్రత దృష్ట్యా గాజులపేట, జమిస్తాపూర్, ధర్మాపూర్ గ్రామాల్లో డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మంగళవారం పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన గాజులపేట, జమిస్తాపూర్, ధర్మాపూర్ గ్రామాల్లో విస్తృతంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బృందాలు గ్రామాల ప్రధాన వీధులు, సున్నిత ప్రాంతాలు, కూడళ్లు, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజల్లో నమ్మకం, భద్రతా భావాన్ని కల్పించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, ఎస్ఐ విజయ్ కుమార్, స్పెషల్ పార్టీ సిబ్బంది, రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మలక్పేట యశోద హాస్పిటల్ లో అధునాతన వైద్య చికిత్సలు

### - పీడియాట్రిసెడ్ డాక్టర్ సత్యప్రియ సాహూ




**పాలమూరు సూర్య న్యూస్:** తీవ్ర శ్వాసకోశ సమస్యలు, సెప్సిస్, థ్రాంబోసైటోపీనియా వంటి ప్రాణాపాయ పరిస్థితుల్లో 29 వారాల ప్రీ టర్మ్ ట్విన్స్ ను ఎన్ ఐ సి యు వైద్య బృందం కాపాడటం వంటి అధునాతన వైద్య చికిత్సలు మలక్పేట యశోద హాస్పిటల్లో అందిస్తున్నామని నియో నిటాలజిస్ట్, పీడియాట్రిషన్ సత్యప్రియ సాహూ, క్రిటికల్ కేర్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ జి ఆదిత్య తెలిపారు. మంగళవారం మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మలక్పేట్ యశోద ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య చికిత్సలను వివరించారు. నియమిత సమయాన్ని కంటే ముందే పిల్లలు పుట్టడంలో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులు అధిగమించి వైద్యం చేశామని తెలిపారు. 31 సంవత్సరాల తల్లికి పుట్టిన ప్రీ టర్మ్ ట్విన్స్ ( అమ్మాయి అబ్బాయి)లకు ఎదురైనా తీవ్ర శ్వాసకోశ సమస్య, సెప్సిస్ను గుర్తించి వైద్యం చేసి కాపాడ గలిగామన్నారు. 1.46 కేజీ లు, 1.3 కేజీ ల అతి తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు ప్రస్తుతం 6 నెలల వయసులోను ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా, ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. అత్యంతకష్టమైన పరిస్థితుల్లో కూడా ప్రాణాలు నిలబెట్టు తున్న యశోద హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో కొనసాగుతున్న యశోద ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలందరు వినియోగించుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో మేనేజర్ శ్రీనివాస్ చిదుర, సిబ్బంది వాసు కిరణ్ రెడ్డి పాల్గొన్నారు. మలక్పేట్ వైద్యబృందం పూర్తిగా పరిణతి చెందకముందే, నియమిత సమయానికంటే ముందే పిల్లలు పుట్టడం అధునాతన వైద్య పరిభాషలో అత్యంత క్లిష్టతరమైన అత్యవసర పరిస్థితుల్లో ఒకటిగా పరిగణింపబడుతుంది. ఊపిరితిత్తులు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం, రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం, సెప్సిస్, అప్నియా, తక్కువ బ్లడ్ ప్రెషర్ లాంటి సమస్యలు వేగంగా ప్రాణాంతక స్థితికి దారి తీస్తాయి. ఇలాంటి పరిస్థితి ఒక బిడ్డలో కనిపించినా అత్యంత ప్రమాదకరంటే అదే సమయంలో కవలలు ఇద్దరిలోనూ ఒకేసారి కనిపిస్తే చికిత్స మరింత క్లిష్టమవుతుంది. అటువంటి అరుదైన, అత్యంత ప్రమాదకర పరిస్థితిలో మలక్‌పేట్ యశోదా హాస్పిటల్ %చీ×జఖ% వైద్య బృందం 29 వారాల్లో పుట్టిన కవల పిల్లల ప్రాణాలను విజయవంతంగా కాపాడగలిగింది. కేసు వివరాలు 31 సంవత్సరాల తల్లికి పుట్టిన ప్రీ టర్మ్ ట్విన్స్ ను (అమ్మాయి, అబ్బాయి) పుట్టిన వెంటనే తీవ్ర శ్వాస సమస్యలతో, సెప్సిస్ అనుమానంతో యశోదా మలక్‌పేట్ %చీ×జఖ% కి తరలించారు. కన్సల్టెంట్ నియోనేటాలజిస్ట్, పీడియాట్రీషియన్ డా. సత్యప్రియ సాహూ, క్రిటికల్ కేర్ మెడిసిన్ కన్సల్టెంట్ డా. జి.ఆదిత్యల ఆధ్వర్యంలోని నిపుణులైన మలక్ పేట్ యశోదా ఆసుపత్రి వైద్యబృందం వెంటనే స్పందించి, సకాలంలో సరైన చికిత్స చేసి కవలల ప్రాణాలు నిలబెట్టింది. ట్విన్ %-% 1 (ఆడపిల్ల, బరువు: 1.46 %ఎన్గ) %తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు (%బూౄ% స్కోర్ 5) రెండో రోజు నుంచి తిరిగి అప్నియా మెకానికల్ వెంటిలేషన్ అవసరం లో బ్లడ్ ప్రెషర్ వల్ల కార్డియాక్ సపోర్ట్ మందులు తీవ్రమైన ల్యూకోపీనియా %ఉ% థ్రాంబోసైటోపీనియా %×ు% యాంటీబయాటిక్స్ అవసరం బేబీకి చేసిన ముఖ్యమైన ప్రక్రియలు: సెంట్రల్ లైన్ %జూబీ% పరీక్ష జాండిస్‌కు ఫోటోథెరపీ 20 రోజుల పాటు నిరంతర %చీ×జఖ% చూసుకున్న తర్వాత, బేబీ పూర్తిగా స్టేబుల్ అయ్యి, బాగా తాగిపాలు తాగడం మొదలై, స్క్రీనింగ్ పూర్తి చేసి తల్లికి చేరువ చేశారు. ట్విన్ %-% 2 (అబ్బాయి బేబీ, బరువు: 1.3 %ఎన్గ) మగపిల్లవాడికి కూడా: శ్వాసలో ఇబ్బంది అప్నియా సెప్సిస్ అనుమానంతో %×ు% యాంటీబయాటిక్స్ షాక్ నివారణకు నిరంతర మానిటరింగ్ తీవ్రమైన థ్రాంబోసైటోపీనియా %జూబీ% రిపోర్ట్ %-% మెనింజైటిస్ అనుమానం (కల్చర్ నెగెటివ్) 6 రోజుల %చీ×జఖ% చికిత్స తర్వాత చిన్నారి పూర్తిగా కోలుకున్న తర్వాత తల్లికి చేరువ చేశారు. డయాగ్నోసిస్‌జి ప్రీటర్మ్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సెప్సిస్ అనుమానం అప్నియా ఆఫ్ ప్రీమెచ్యూరిటీ థ్రాంబోసైటోపీనియా మెనింజైటిస్ (సస్పెక్టెడ్) చేసిన చికిత్సలు మెకానికల్ వెంటిలేషన్ %×ు% యాంటీబయాటిక్స్ సెంట్రల్ లైన్స్ %ఉ జూబీ% పరీక్షలు ఫోటోథెరపీజి కార్డియాక్ సపోర్ట్ నిరంతర %చీ×జఖ% మానిటరింగ్ పూర్తి స్థాయిలో తల్లి పాలు ఇవ్వగలిగే స్థితి వైద్యుల అభిప్రాయాలు "29 వారాల్లో పుట్టిన ట్విన్స్ ఇద్దరికీ ఒకేసారి సెప్సిస్, అప్నియా, రెస్పిరేటరీ డిస్ట్రెస్. విపరీతంగా జాగ్రత్త అవసరమైన కేసు. కవలలిద్దరూ పూర్తిగా కోలుకోవడం %చీ×జఖ% బృందం కృషికి నిదర్శనం." డా. సత్యప్రియ సాహూ, కన్సల్టెంట్ నియోనేటాలజిస్ట్, మలక్ పేట్ - యశోదా ఆసుపత్రి "సెప్సిస్ మరియు అప్నియా ఉన్న ట్విన్ బాబులకు వెంటనే చికిత్స ప్రారంభించడం అత్యంత అవసరం. %చీ×జఖ% బృందం ఇద్దరు చిన్నారులనూ స్థిరపరిచేందుకు, అలాగే వారి నాడీ వ్యవస్థ సురక్షితంగా ఉండేందుకు నిరంతరం కృషి చేసింది." డా. జి. ఆదిత్య, కన్సల్టెంట్ పీడియాట్రిక్ క్రిటికల్ కేర్ మెడిసిన్, మలక్ పేట్ - యశోదా ఆసుపత్రి "మెనింజైటిస్ సస్పెక్ట్, థ్రాంబోసైటోపీనియా వంటి సమస్యలను త్వరగా గుర్తించినందువల్ల చికిత్స సులభమైంది." పెడియాట్రిక్ క్రిటికల్ కేర్ టీమ్, మలక్ పేట్ - యశోదా ఆసుపత్రి ఫలితం ప్రస్తుతం 6 నెలల వయసులో పిల్లలిద్దరూ ఎలాంటి ఆరోగ్యపరమైన ఇబ్బందులూ లేకుండా ఎదుగుతున్నారు. నాడీ వ్యవస్థ ఎదుగుదల పూర్తిగా సక్రమంగా ఉంది. ఇద్దరు పిల్లలూ తల్లి సంరక్షణలో సంతోషంగా ఉన్నారు. ఈ కేసు మలక్‌పేట్ యశోదా ఆసుపత్రిలోని నియోనాటాలజీ, పీడియాట్రిక్ క్రిటికల్ కేర్, ఇన్ఫెక్షస్ డిసీజ్ మేనేజ్‌మెంట్, ఆధునిక %చీ×జఖ% సేవలలో ఉన్న అత్యుత్తమ నైపుణ్యానికి అద్భుతమైన ఉదాహరణ. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ప్రాణాలను నిలబెట్టే యశోదా ఆసుపత్రుల అత్యుత్తమమైన సేవలకు చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది. ప్రీమెచ్యూర్ బేబీస్ మరియు క్రిటికల్ న్యూబోర్న్ కేసులను సైతం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అత్యాధునిక %చీ×జఖ% సదుపాయాలు మరియు నిపుణులైన వైద్య బృందాలు యశోదా ఆసుపత్రి శాఖలన్నింటిలోనూ అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు - ఎ. వాసుకిరణ్ రెడ్డి %- 97057 71230 / 99499 98378

## ప్రారంభమైన రాజమురయ్య బ్రహ్మోత్సవాలు

### - ఆలయంలోని హనుమంతుని మహోత్సవ వ్రతం పవన హోమం





**దేవరకద్ర సూర్య న్యూస్ :** ప్రారంభమైన రాజమురయ్య ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు దేవరకద్ర మండల పరిధిలోని భక్తులు ఇలవేల్పుగా కొలిచేటువంటి శ్రీ ఆంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి నేడు ఆంజనేయస్వామి ఆలయంలోనీ హనుమంతుని. వ్రతం పవన హోమం. ఆలయ చైర్మన్ అర్చకులు.కొనసాగించారు. బ్రహ్మోత్సవల సందర్భంగా .బుధవారం స్వామివారికి అభిషేకం రాత్రికి ప్రభోత్స కార్యక్రమం. గురువారం. రోజు స్వామివారికి పంచామృత అభిషేకం అలంకరణ రాత్రికి అశ్వవాహన సేవ కార్యక్రమం. మరియు. గురువారం స్వామివారికి పంచామృత అభిషేకం అలంకరణ రాత్రికి గజవాహన సేవ రథోత్సవం. .శుక్రవారం రోజు స్వామివారికి అవామృత స్నానం పల్లకి సేవ. ఇలా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ చైర్మన్ గోపాల చారి. ఈవో శ్యాంసుందర్ చారి. రాఘవేంద్ర చార్యులు తెలియజేశారు.. ఈ రాజమురా ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చేటటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని వారు తెలియజేశారు.

## సిఐటియు రాష్ట్ర మహాసభల గోడపత్రిక విడుదల




**పాలమూరు సూర్య న్యూస్:** సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభల గోడపత్రికలను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. మంగళవారం సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లా నాయక్, నల్లవెల్లి కురుమూర్తి, సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు వల్ల కార్మిక వర్గం బానిసత్వంలోకి నెట్టబడుతుందని, హక్కులు లేకుండా సమ్మెలు ఆందోళనలు పోరాటాలు చేయకుండా బానిసత్వంలోకి నెట్టే చర్యలు చేపటిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు దేశవ్యాప్తంగా మహా పోరాటం నిర్వహించబోతుందన్నారు.డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు సిఐటి అఖిలభారత మహాసభలు, రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 7 నుండి 9 వరకు మెదక్ జిల్లాలో జరుగబో తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖమర్ అలీ, తెలుగుసత్తయ్య , వి. కురుమూర్తి ,గోనెల రాములు ,చంద్రకాంత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాలో రెండో విడత ఎన్నికలు జరిగే నామినేషన్ కేంద్రాలను మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. నారాయణ పేట మండలం చిన్నజ ట్ర%శీ%, ధన్వాడ, మరికల్ మండల కేంద్రాల్లోని నామినేషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, అభ్యర్థులు నామినేషన్ ఫారాలు నింపే సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

## నాపై ఆరోపణలు అవాస్తవం : అచ్చంపేట ఆర్డిఓ మాధవి



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండలం అయినవోలు గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆర్డిఓ మాధవి స్పష్టం చేశారు. తాను ఎవరిని భయపెట్టలేదని అక్రమంగా పట్టా చేయలేదని చేయాల్సిన అవసరం తనకు లేదని ఆమె అన్నారు. ఈ భూమిని గత 40 ఏళ్లుగా గిరిజనులు సాగు చేసుకుంటున్నారని, ఈ విషయమై మూడుసార్లు నోటీసులు జారీ చేసి విచారణ జరిపామని తెలిపారు.

## ఉన్నత విద్యా చదువులకు ఉచిత శిక్షణ స్టైఫండ్

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** బి.సి. స్టడీ సర్కిల్ మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలోని ఐటి మరియు ఇతర విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించుటకు, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీలలో ఉన్నత విద్యను అభ్యసించుటకు సిద్ధపడుతున్న అభ్యర్థులకు స్టైపండ్ మరియు ఉచితంగా నివాస సౌకర్యాలు కల్పిస్తూ సమగ్ర, ఉచిత శిక్షణా కార్యక్రమాలను తెలంగాణ బి.సి స్టడీ సర్కిల్ వారు ప్రారంభించారని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ స్వప్న మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమాలలో భాగంగా బి.సి స్టడీ సర్కిల్ మహబూబ్‌నగర్ నందు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించుటకు గల అవకాశాలను వివరించుటకు అవగాహన కార్యక్రమాలు మరియు ఇంటర్ నేషనల్‌ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టం శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నారు. పైన తెలుపబడిన అవగాహన కార్యక్రమాలు మరియు ఆంగ్ల శిక్షణ తరగతులకు హాజరు అగుటకు ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేట్స్ (ప్రస్తుత మరియు మాజీ గ్రాడ్యుయేట్) అర్హత పొందిన అభ్యర్థులు ఈనెల నుండి 21 వరకు బి.సి.స్టడీ సర్కిల్ లో రిజిస్ట్రేషన్ చేసుకొనవలెను. www.tgbcstudycircle.cgg.gov.in ద్వారా ఆన్ లైన్ దరఖాస్తు చేసుకొనవచ్చు. మరింత సమాచారం కోసం బి.సి. స్టడీ సర్కిల్ మహబూబ్‌నగర్ నందు సంప్రదించాలని తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ




**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** పోస్టల్ బ్యాలెట్ శిక్షణను అధికారులు వినియోగించుకుని, పోస్టల్ బ్యాలెట్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అధికారుల పోస్టల్ బ్యాలెట్ వినియోగం, లెక్కింపు తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు , సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు

# రాజకీయ పార్టీలు సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వి.సి కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికలనిర్వహణ పై రాజకీయపార్టీల ప్రతినిధులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ కోడ్ పాటించాలని కోరారు. జిల్లాలోని మొత్తం 3674 పోలింగ్ కేంద్రాలకుగాను, మూడు దశల్లో 999 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సజావుగా సాగేందుకు పూర్తిస్థాయి భద్రత కోసం, వెబ్‌కాస్టింగ్, సీసీటీవీ కెమెరాలు, సూక్ష్మ పర్యవేక్షకులు (మైక్రో అబ్జర్వర్లు) వీటితోపాటు కట్టుదిట్టమైన పోలీస్ భద్రతను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలను, నివృత్తి చేస్తూ, వారి సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరాలు పరిశీలన సమయంలోనే నమోదు చేయాలిబీ ఆలస్యంగా ఇచ్చే అభ్యంతరాలు స్వీకరించబడవని తెలిపారు. ఇప్పటి వరకు మొదటి దశ నామినేషన్ల స్క్రూటినీ పూర్తి అయిందని తెలిపారు. రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్.ఓ) వద్ద తిరస్కరించబడిన వారు అప్పీల్‌కు వెళ్ల వచ్చని, అయితే ఆర్.డి.ఓ వద్ద అప్పీల్ తిరస్కరించబడితే అది తుది నిర్ణయం అవుతుందని స్పష్టం చేశారు. అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు వారి తుది జాబితా లోని పేర్ల అక్షర క్రమం ఆధారంగా కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో వివాదాలు లేకుండా ఉండేందుకు మంచి ప్రవర్తన కలిగిన ఏజెంట్లను నియమించాలని రాజకీయ పార్టీలకు సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయ్యేలా తమ అభ్యర్థులకు కూడా మార్గనిర్దేశం చేయాలని పార్టీ నేతలను కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పి.సి.ఈ.ఓ ఇంచార్జి డి.పి.ఓ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఏ.ఐ.ఎం.ఐ.ఎం, తదితర ముఖ్య రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేత్రపర్వం... ధ్వజారోహణం...

## ధ్వజారోహణంతో పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ





**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణం లోని అయోధ్య నగర్ బ్రాహ్మణ వీధి లోని ఉత్తరాది మఠం నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుగా నిర్వహిం చిన శోభాయాత్ర శోభయామానంగా సాగింది. అయోధ్య నగర్ నుంచి శివాజీ నగర్ ఆజాద్ నగర్, మెయిన్ రోడ్డు గుండా శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం వరకు స్వామివారి శోభాయాత్ర బాజా భజంత్రీలు, భజనల మధ్య కొనసాగింది. అనంతరం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పి.ప్రాణేశాచారి ఆధ్వర్యంలో వేదమంత్రోత్సవాల మధ్య ధ్వజారోహణం గావించడంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కవిత, బ్రాహ్మణ పరిషత్ సభ్యులు మాన్వి రామారావు, శ్యాంసుందర్ జోషి, విద్యాసాగర్, యజ్ఞేష్ చారి, కరణం గోవిందరావు, హన్మేష చారి, అరవింద చారి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 4 నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు



**కృష్ణ సూర్యన్యూస్:** ఈనెల థర్డ్ ఫేస్‌లో17న జరగబోయే గ్రామపంచాయతీ సర్పంచుల ఎన్నికలకు గానూ కృష్ణ మండలంలోని 13 గ్రామపంచాయ తీలకు సంబంధించిన నామినేషన్ల పత్రాలు సమర్పణ కోసం 4 క్లస్టర్లో భాగంగా నాలుగు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ విజయ లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 కృష్ణ జీపీ క్లస్టర్లో హిందూపూర్, కృష్ణ,గురుజాల్ ,కుసుమూర్తి, తంగిడిగి, 2 కున్సి జీపీ క్లస్టర్లో అయినాపూర్,కున్సి ,చేగుంట, అలంపల్లి, ఖాన్ దొడ్డి, 3 గుడేబల్లూర్ జీపీ క్లస్టర్లో గుడేబల్లూర్ గ్రామపంచాయతీ మాత్రమే 4 ముడుమాల్ జీపీ క్లస్టర్లో మురహరి దొడ్డి,ముడుమాల్ గ్రామపంచాయతీ లలో నామినేషన్ల పత్రాలు సమర్పణ కోసం కేంద్రాలు ఏర్పాటు చేసి సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. అదేవిధంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలకు కావలసిన వివరాలు నామినేషన్ పత్రంతో పాటు అభ్యర్థి ఓటర్ ఐడి కార్డు ,ప్రతిపాదకుని ఓటర్ ఐడి, అభ్యర్థి ఆధార్ కార్డు, పాన్ కార్డు,కులం, ఆదాయం సర్టిఫికెట్లు,ఎన్ఓసీ సర్టిఫికెట్, రేషన్ కార్డు, కొత్తగా బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలతో పాటు గ్రామపంచాయతీ నుండి అభ్యర్థి, ప్రతిపాదకుని యొక్క నో డ్యూ సర్టిఫికెట్లు సమర్పించాలని ఎంపీడీవో తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757